



## ★ ఇంతకూ సబ్రీ సాధించినదేమిటో?
## ★ కమ్యూనిజంయొక్క సత్యస్వరూపం
## ★ అబ్దుల్లాను కొంపముంచిందీప్రసక్తే!

నమ్మినవానిని నట్టేట్లో ముంచితివి. అంతటి జగడంవచ్చె. ఇతరులిదేమిటి అని అడిగితే 'మేముతయులం నేరుగా సంప్రదింపులు జరిపితేనే ఈ తగాదా పరిష్కారమవుతుంది' అనిచెప్పడం, వారితో కలిసి ఆ భావాన్ని వ్యక్తంజేసే ప్రకటనలు గావించడం— ఇదే చైనావేషం.

ఇంతకూ సబ్రీ సాధించిన దేమిటో? ఆయన రష్యా మీదుగా చైనాకు వెళ్ళినా, చైనా–ఇండియాల కలహంపసక్తి క్రూషేవ్ తేలేదట. మరెందుకు రష్యా మార్గాయానం? సరే, అది పోనియండి. చైనావారు తమకు పరిష్కారం ఏమి సూచించారో తెల్పగలరా అంటే భారత ప్రధానితో భాషించే ముందు ఏమీ చెప్పేవీలులేదన్నాడు ఈ దూత. చౌ-ఎన్-లాయ్ తప్పక త్వరలో ఈ విష్టుకు వస్తానని అన్నట్టుకూడా ఆయన మనకు వినిపించాడు. ఏమిటిదంతా? తెర వెనక భాగవతాలెన్నెన్ని జరిగినవో? ఎన్ని జరిగినా వివేకియైన సబ్రీ నిజమైన సంగతిని గ్రహించి వుంటాడు.

సిరిమావో, సబ్రీ శక్తివంచనలేకుండా పరిష్కార మార్గాన్ని సాధించవలెనని కృషిచేస్తున్నారు. అందులో సందేహం లేదు.

వీరి ద్వారానే పరిష్కారం అవుతుందని చైనావారెరుగుదురు. కాని తామంత పెద్ద లోకోద్ధారక సీమకు చెందినవారుగావుండి, ఇతరులచేత చెప్పించుకుంటారా? అందువలన, తప్పంతా ఇండియాదేనని, రెండు నాలుకల నైహ్యాదేనని చైనావారు ప్రచారం చేస్తున్నారు.

చైనా తికమకలోపడింది. ఇండియా 'అన్యాయాన్ని', తన 'నిజాయితీ'ని రుజువు చేసుకోడానికై చైనావారు తిరిగి ఫార్మోజా (రెండవచైనా) తో సేరం పెట్టింది. అందరితోనూ, ఇరుగుపొరుగు రాజ్యాలన్నింటితో తాను మహా సరసంగా వున్నట్టూ, ఒక్క ఇండియాతోనే తనకు నెహ్రూయొక్క విచిత్ర ప్రవర్తన వలన తగాదా వచ్చినట్టూ చైనా నటిస్తున్నది.

చైనా తన సేనలను మరలించింది. మన ఖైదీలను పంపించింది. తిరిగి ఇండియా మీదకు రాకేదిలేదని అన్నది. మరిక, చెంపలువేసుకుని యుద్ధపూర్వపు యథాస్థితిని అంగీకరిస్తే సరిపోయె! కాని, అట్లా చేయడం ఇష్టంలేదు. అదే తికమక!

. . .

కమ్యూనిజంయొక్క సత్య స్వరూపం గతవారం స్పష్టంగా వెల్లడియైనది. రష్యా నియంత ప్రకటించెను: 'దేశాలకు సహజీవనం అనేది అంగీకారమేగాని ఆదర్శవాదాలకు సహజీవనం కుదరదు.' ఇది నిజం. ఎర్రటి ప్రపంచపు నమ్మికఅది. ఈ బుద్ధిని బట్టి దాని ప్రవర్తన వుంటుంది.

అంటే కమ్యూనిజంయొక్క విశ్వాసం ఏమంటే కమ్యూనిజం అప్పాళాదికంగనక ఎక్కువకాలం బ్రతికదని. మానవ వికాసానికి ప్రజాస్వామ్యమే శరణ్యం గనక అదే ఆఖరుకు నెగ్గుతుందని కమ్యూనిజం విరోధుల నమ్మకం. ఈ బుద్ధిననుసరించే వీరి ప్రవర్తనవుంటుంది.

మన లోకాన్ని పీడించే అనర్థనకార్యం ఇదే. దీనికి చికిత్స చేయకుండా, ప్రపంచానికి వేడి కలిగినపుడు ఉపశమనార్థం విరోధక నాటువైద్యం చేయిస్తున్నారు.

ఈ రోగానికి మందేమిటి? కమ్యూనిజం అంటికమ్యూనిజం రెండూ లోకానికి కంటకప్రాయమైనవని, అందువలన వాటిని తామనుసరించకుండా, లోకంలో ఇకమీద ఆదర్శప్రాయంగా వుండడానికి ఆ రెంటికి భిన్నమైన మరొక తత్వాన్ని మార్గాన్ని చూపగలమని వృద్ధికివచ్చే దేశాల నాయకులు ఎలుగెత్తి చాటవలెను.

ఐరాసలో శాంట్ వంటి ధీశాలురు అధికమైతే ఈ త్రోవ మరింత సుగమం కాగలదు.

బహుశా అరబ్బీ సమాఖ్య ఆ త్రోవనే చూపుతున్నదేమో?

ఏమైనప్పటికీ కమ్యూనిస్టు దేశాలతో స్నేహం చేసేవారు కమ్యూనిజంతో పొత్తు కుదరదనే భావాన్ని స్పష్టంగా గ్రహించి, ఏనాటికైనా కమ్యూనిజం తమ పద్ధతులను తిరగ తోడగలదనే సత్యాన్ని మరువక అప్రమత్తులై వుండవలెనని ఎర్రటి ఓకాధిపతియే ప్రపంచానికి గావించిన హెచ్చరికను గమనించగలరు.

. . .

—కొరవ 11 వ పేజీలో



ఎముకలు కొరికే మంచులో దేశరక్షణలో నిమగ్నులైన భారత సైనిక యోధులు

# ఆంధ్ర సాహిత్య అకాడమీ
# దాని కార్యకలాపాలు: కర్తవ్యాలు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురించిన అరుగ్రంథాలను క్రిందటి వారం హైదరాబాదు నగరంలో ప్రఖ్యాత కవి, రచయిత శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు ఆవిష్కరించారు. ఆ ఆవిష్కరణోత్సవ సభ చిరస్మరణీయమైనట్టిది. దానికి రెండు కారణాలున్నాయి. అకాడమీ ఆరేళ్ల చరిత్రలోనూ ఏ ఒక సంవత్సరంలోనూ అన్ని గ్రంథాలు ప్రచురించడం జరగకపోవడం మొదటిది. గ్రంథావిష్కరణ జరిపినవారు పదవిలోవున్న మంత్రులో ఇతర అధికారులో గాక సాహిత్యసామ్రాట్టులు అయిన కవిపుంగవుడు కావడం రెండవకారణం. అంతేగాక ఆ గ్రంథాలుకూడ మహోత్కృష్టమైనవి. వాటిలో శ్రీ ఎస్. టి. టి. వరదాచార్యులు తెలుగులోనుండి సంస్కృతంలోకి అనువదించిన శతకాలు, శ్రీ కుందూరి ఈశ్వరదత్తు రచించిన ఋగ్వేద శాస్త్రం వున్నాయి. ఆ గ్రంథాలన్నీ ముఖ్యమైనవీ, విలక్షణమైనవీనూ.

### అకాడమీ కర్తవ్యం

తెలుగు సాహిత్యాన్ని అభివృద్ధిపరచి, తెలుగు సాహిత్యంలోని సర్వోత్కృష్టమైన గ్రంథాలను ఇతర స్థానిక భాషలలోకి అనువదింపచేయడం, ఇతర స్థానికభాషలలోని సాహిత్యాన్ని తెలుగులోకి అనువదింపజేసి తెలుగు పాఠకులకు అందజేయడం సాహిత్య అకాడమీ ప్రధానకర్తవ్యం.

**ఆంధ్రప్రదేశ్**
**వార్తాలేఖ**
**శ్రీ సి. వి. హెచ్. రావు**

తెలుగుభాషా పరిశోధనలను ప్రోత్సహించి, అముద్రిత గ్రంథాలను ప్రచురించడం కూడ అకాడమీ ఆశయం. ఆధునిక భాషావ్యయనాన్ని ప్రోత్సహించి, జానపద సాహిత్యాన్ని, నిఘంటువుల రచయితలనూ ప్రోత్సహించడంకూడ అకాడమీ ప్రధాన కర్తవ్యాలలో ఒకటి. ఆంధ్రప్రదేశ్ అకాడమీగా, రాష్ట్రంలో ఒక ప్రాంతీయ భాషగా గుర్తించబడిన ఉర్దూ భాషకుచెందిన సాహిత్యాన్ని అభివృద్ధి చేయడం, గ్రంథప్రచురణను ప్రోత్సహించడంకూడ నిర్వహించవలసి వున్నది. తద్వారా తెలుగు, ఉర్దూ భాషలమధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించి పురయ భావం ప్రజలమధ్య సామరస్య సద్భావాలను పటిష్టం చేయడానికి అవకాశం ఏర్పడగలదు.

ఆవిష్కరణోత్సవానికి అధ్యక్షతవహించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ డి. సదాశివరెడ్డి మాట్లాడుతూ ప్రఖ్యాత ఆంగ్లసాహిత్య గ్రంథాలను తెలుగులోకి, తెలుగు గ్రంథాలను ఆంగ్లంలోకి అనువదింపజేసి ఆంగ్ల సాహిత్యంలోని ఉత్తమ గ్రంథాలను తెలుగు పాఠకులకు అందజేయగలరని ఆశిస్తున్నామన్నారు. ఐతే ఆ కార్యకలాపం కేవలం ప్రదేశ్ సాహిత్య అకాడమీ అభ్యాయుక్తక్రింద లేక పోవచ్చు. ఆంగ్లంలోనించి తెలుగులోకి, తెలుగులోనుంచి ఆంగ్లంలోకి చేసే అనువాదాలుకూడ సరిగ్గా వుండకపోవచ్చు. ఆంగ్ల భాషవల్ల, ఆంగ్ల సాహిత్యం వల్ల ఆసక్తి క్షీణించిపోతూంది. ఐనా సాహిత్య అకాడమీ ఆ సూచనను పరిశీలించి, ఎంతవరకు అమలు పరచడానికి వీలుంటుందో పరిశీలించాలి.

—కొరవ 12 వ పేజీలో

HUNTERS OF THE FASHION!



**Rayavarapu Sankariah & Sons,**
CLOTH MERCHANTS
TRUNK ROAD (Tel : 138) NELLORE.
SIRS : RATES ARE FIXED

# ఇతర జిల్లాలు

## ★ కృష్ణ, గోదావరులలో రాజేంద్రబాబు అస్థికల నిమజ్జనం
## ★ తూర్పుగోదావరి పరిషత్తు అధ్యక్షత
## ★ మల్లికార్జున గుప్త దీక్ష : భావే సలహా

రాజర్షి రాజేంద్రబాబు పవిత్రాస్థికలు కృష్ణ, గోదావరి జిల్లాలలో నిమజ్జనం గావించబడినవి.

> ### "రాష్ట్ర రాజకీయాల లోకి రాను"
>
> తాను తిరిగా రాష్ట్రరాజకీయాలలోకి రాబోవడం లేదని, పార్లమెంటుద్వారా దేశానికి సేవచేయ దలుస్తున్నానని డాక్టరు బూర్గుల రామకృష్ణరావుగారు ఒంగోలులో ఒకసభలో చెప్పారు.
>
> ఆంధ్రరాజకీయాలలో నేడున్న పూహోనాయకులలో ఒకరు వైదొలగారన్నమాట!


25 తేది గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడకు ఒక బీహారు ప్రభుత్వ ఉన్నతోద్యోగి తెచ్చిన అస్థికల పాత్రను కలెక్టరు శ్రీ కరీం, శాసన సభ్యుడు డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు ప్రభృతులు స్టేషనులో భక్తిగౌరవ పురస్సరంగా అందుకొన్నారు. అలంకరించబడిన జీపులో ఊరేగింపుగా ఆ పాత్రను తీసుకపోయి, ప్రజల దర్శనార్థం మ్యూజియం హాలులో ఒక్క రోజు వుంచారు. మరునాడు రాజేంద్రబాబు చిత్రపటంముందు ఆ పాత్రనుంచి పుష్పాలంతో పుష్కరంరేవుకు దానిని తీసుకపోయారు. పుష్కరం రేవులో వేదపఠనము, జాతీయ గీతాలాపనం జరుగుతుండగా దేవాలయశాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి రాజేంద్రబాబు అస్థికలను కృష్ణనీటిలో కలిపింది. తదనంతరం జరిగిన సభలో శ్రీమతి సదాలక్ష్మి ప్రసంగిస్తూ రాజేంద్రబాబులాంటి నాయకుణ్ణి కల్గినందుకు మనం గర్వించాలని చెప్తూ, ఈనాడు మనమంతా వారి దేశభక్తికి వారసులమన్నారు. రాజేంద్రబాబుకు విజయవాడ పౌరుల తమ భక్త్యంజలుల సమర్పించే అవకాశం కల్పించిన రాష్ట్రప్రభుత్వానికి డాక్టరు చలపతిరావు

—కొరవ 11-వ పేజీలో

# పోషకశక్తి కలిగిన గ్రాసాలు

మనదేశంలో పశువులు పాలిచ్చే విషయంలో, పాటు పడటంలో తగు సామర్థ్యం చూపకపోవడానికి ముఖ్య కారణం వాటికి సరిపడు ఆహారం లభించకపోవడమే. లభించినా అందులో వుండే పోషకశక్తి తక్కువ. పోనుపోను హెచ్చుగా భూములు సాగుబడిక్రిందికి వచ్చి పచ్చికబీళ్ళ తగ్గటం

—కొరవ 10వ పేజీలో



ద్రాక్ష, ఈనాడు మితిమీరిన లాభాలను కూర్చుతున్న పంట. నోరూరించే అనాబ్-ఇ-షాహీ రకం ద్రాక్షగుత్తులే పైచిత్రం.

# సంవత్సరంలో 3 పంటలు
## ఆర్కాటుజిల్లాలో ఎకరాకు 55 బస్తాలధాన్యం

మద్రాసు రాష్ట్రంలో, దక్షిణఆర్కాటు జిల్లా, రైతులు సాధారణంగా రెండు వరి పంటలు ఒకే పొలంలో పండించ గలుగుతున్నారు. కాని వారిపుడు మూడు వరి పంటలు అదే పొలంలో సంవత్సరంలోనే పండించ వచ్చునని పాలూరు వరి పరిశోధనా కేంద్రంలో జరిపిన పరిశోధనల మూలంగా తెలియవస్తోంది.

టి కె యమ్. 6; పిజె ఆర్ 2 అను రెండు పిడప వరిరకాల తర్వాత ఎ డబ్ల్యు డి 5 లేక 11 అను మధ్య వరి రకాలలో నొకదానిని పండించవచ్చునని యీ పరిశోధనలు తెలుపుతున్నాయి.

ఎకరాకు 5000 పౌనుల పచ్చిరొట్ట, 150 పౌనుల సూపరు ఫాస్ఫేటు నాటు వేయుటముందు పొలానికివేశారు. తర్వాత 150 పౌనుల అమ్మోనియం సల్ఫేటును

### రైతులోకం

రెండు పదు మాసాలలో - నాటువేసే టప్పుడొకసారి, నాటిన తర్వాత 30 నుండి 45 రోజులకు రెండవసారి-వేశారు.

ఒకపంటకోసి, మరోపంట నాటటానికి గల మధ్యకాలం చాల తక్కువగా నుండుటచే, ఏపంటకాపంటకు వేరే నారును ఒక నెలరోజులు ముందుగా పోయవలసి వచ్చింది.

మొదటిపంటకు టి కె యమ్. 6 పండించగా ఎకరాకు 3,765 పౌనులదొడ్డున

—కొరవ 10-వ పేజీలో


## మన జవాన్లకు అండగా కొండవలె నిలవండి...



.... ఎందుచేతనంటే శత్రువు నెదిర్చి పోరాడటంలో వారి పరాక్రమం, త్యాగం, ధైర్య, స్థైర్యాలే మనలను కాపాడుతాయి. ప్రతి వ్యక్తీ దేశరక్షణకై కృషిచేసి తీరుతామనే దృఢ నిశ్చయాన్ని పునరుద్ఘాటించి, ఆ సన్నాహములో హృదయ పూర్వకముగా పాల్గొనాలి. ఈనాడు మనకు కావలసినది నిరంతర జాగరూకత, క్రమశిక్షణ — పెద్ద విషయాలలో మాత్రమేకాక, మనదైనందిన కార్యకలాపాలలోకూడ వీటిని పాటించాలి; అత్రాగల, నియమరహితమైన జీవిత విధానమునుండి ఇవి మనలను కాపాడుతాయి.

అనవసరపు ఖర్చులను, ఆడంబరాలను వదిలి పెట్టండి; మనకు అవసరముకేదని తెలిసి వాటా కోగాలకై ప్రాకులాడకండి - వాటిని విడనాడండి.
ఇంటా, బయటా, వదంతులే చేసి ఎన్నడూ వ్యాపాచేయడాన్ని దరిచేరనీయకండి.
దేశ రక్షణ నిధికి నిరంతరాయముగా, హృదయ పూర్వకముగా తోడ్పడండి.
దేశ రక్షణకు బంగారాన్ని సమర్పించండి - బంగారం దేశానికి బలాన్నీ, స్థిరత్వాన్నీ ఇస్తుంది.

DA 63/F1

## అప్రమత్తులై వుండండి
## —దేశ రక్షణ సన్నాహములో పాల్గొనండి


# మిశ్రమ సేద్యం-
## భూసారాన్ని కాపాడుతుంది తెగుళ్లను నివారిస్తుంది

భారతదేశ వ్యవసాయంలో మిశ్రమ సేద్యం ఒక విశిష్ట పద్ధతి అనిచెప్పాలి. ముఖ్యంగా సాగునీటి వసతులేని ప్రాంతాలలో ఇది ఒక విశేషం. పైరులను కలగలుపుగా పెట్టి సేద్యం చేయడం వల్ల కొన్ని లాభాలున్నాయి. మొదటిదేమంటే కాలమాన పరిస్థితిలోవుండే ఒడుదుడుకులనుండి రక్షణ కలుగుతుంది. దీనివల్ల భూసారం చెప్పతగిన యథాతథంగా వుంటుంది. రైతు తన భూమిని, శ్రమను, పెట్టుబడిని లాభసాటిగా వినియోగించినట్లవుతుంది. అన్నిటికన్నా ముఖ్యమైనది చీడలను తెగుళ్ళను నివారించడంలో ఈ సేద్యం చాలా తోడ్పడుతుంది.

ఏ ప్రాంతంలోనైనా ప్రకృతి సహజమైన వృక్షజాలమును తొలగించి విశాల భూఖండాలలో ఒక్కొక్క రకం పైరులను విడివిడిగా సాగుచేయడంవల్ల ఒక్కొక్క వ్యాధు చీడలు తెగుళ్ల విస్తరించి అధికమవుతాయి. మరి సేద్యం చేస్తున్న వ్యాధు పనికిరాని వృక్షజాలమును వుండడం సాధ్యపడదుకదా. కాబట్టి పైరులు పెట్టే విధానంలో తగు సర్దుబాట్లు చేసుకొని అనుకూల వాతావరణాన్ని ఏర్పరచుకుంటే తెగుళ్ళకు పెద్దగా అవకాశం వుండదు. రెండవదేమంటే - చీడపురుగులకు వాటి ఆహారాన్ని ఎన్నుకోవడంలోకూడా కొన్ని ప్రాధాన్యతలున్నాయి. ఉదాహరణకు ధనియాలవంటి పరిమళయుత సస్యములు కొన్ని చీడలను దగ్గరకు రానివ్వవు. వెనుము పొదలు, అరటిచెట్లు దుబ్బులు, గంధక జరిజ పురుగును చేరనివ్వవట. మరికొన్ని పైర్లు చీడలను వస్తే వలలుగా పనిచేస్తాయి. ఉదాహరణకు దోసజాతి పైరులకు చుట్టూ జనుముకేదా మొక్కజొన్నపైరు వరుసలు పెట్టితే అవి పండు ఈగలను ఆకర్షిస్తాయి. అప్పుడు ఆ ఈగలను క్రిమిసంహారక మందులతో చంపి దోసజాతులను కాపాడుకోవచ్చు. అర్హారవు చెట్టుకూడా కొబ్బరి మొవ్వను తొలిచు కొమ్ము పురుగును కొబ్బరిచెట్లకు పట్టకుండా రక్షిస్తుంది.

అసలు పెద్దపైరు వరుసలకు మధ్య వేరొక పైరు వరుసలు ఒకటో రెండో వుంటే పెద్దపైరుకు ఏదైనా తెగులుపడితే దాని మధ్యనుండే ఇతరపైరు వరుసలు ఆ తెగులు వ్యాపించకుండా కొంతవరకు

—కొరవ 10 వ పేజీలో

